News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :104 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 30, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడం నేరమే



- వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి: రాహుల్ డిమాండ్
- ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడంపై రాహుల్ ఆగ్రహం
- బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టాలని డిమాండ్
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ వైఖరి అంటరానితనానికి మరో రూపం

## ఎల్ఓసీ వద్ద పాక్ డ్రోన్ కలకలం



- సరిహద్దు వెంబడి బలగాల ముమ్మర గాలింపు
- మెంధర్ సెక్టార్‌లోని బాలాకోట్ ప్రాంతంలో డ్రోన్ గుర్తింపు
- సరిహద్దు దాటి పాక్ వైపు వెళ్లినట్లు అధికారుల వెల్లడి
- అనుమానాస్పద కదలికలపై ఉధంపూర్, కథువా, రాజౌరిలోనూ సెర్చ్ ఆపరేషన్లు



## మహా విధ్వంసం

- ప్రళయం మిగిల్చిన విషాదం
- సర్వం కోల్పోయి, గల్లంతైన ఆప్తుల కోసం అన్వేషిస్తున్న నేపాల్‌లోని కుటుంబాలు
- నేపాల్ ఆకస్మిక వరదలు
- 600 దాటిన మృతుల సంఖ్య
- శవాల ఫొటోల వద్ద కుటుంబాల రోదనలు
- మరోవైపు ఆసుపత్రుల వెలుపల, చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వివరాలను చూసేందుకు కుటుంబాలు బారులు తీరుతున్నాయి

# ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు



- సర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించండి
- అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా పోవద్దు
- అనర్హులైన ఓటరు ఎవరూ జాబితాలో చేరకూడదు
- సీఈసీకి రేవంత్ రెడ్డి లేఖ
- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్‌కు సీఎం రేవంత్ రెడ్డి లేఖ
- ఎస్ఐఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపిన సీఎం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు మరో నాలుగు వారాలు సమయం ఇవ్వడంతో పాటు తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ సవరించాలని సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు సీఎం లేఖ రాశారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందించేందుకు పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. కనీసం రెండు సార్లు గ్రామ, వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటరు జాబితాను చదివి వినిపించాలన్నారు. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా పోవద్దన్న సీఎం రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు

వివరాలు 2లో..



## 'సర్' నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- బీఎల్వోలు ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వాలని సీఈవో స్పష్టం
- రెండు రోజుల ముందు విచారణ ప్రాంతం, తేదీ, సమయం ఓటర్లకు తెలపాలి
- నోటీసుల జారీ, విచారణ, వివరణల నమోదు ప్రక్రియలపై జిల్లాల కలెక్టర్లతో సీఈవో సుదర్శన్ రెడ్డి సమీక్ష

## బర్డ్‌ఫ్లూ వ్యాప్తిపై డబ్ల్యూహెచ్ఓ అలర్ట్



- భారత్ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచన
- భారత్‌లో పెరుగుతున్న స్వైన్‌ఫ్లూ వ్యాప్తి
- అంతలోనే బర్డ్‌ఫ్లూ అలర్ట్ ఇచ్చిన ప్రపంచ ఆరోగ్య సంస్థ
- భారత్ వన్ హెల్త్ విధానాన్ని బలోపేతం చేయాలని సూచించిన ఆరోగ్య నిపుణులు

## మహారాష్ట్ర సమ్మతి పొందడమే ప్రధాన లక్ష్యం



- సాగునీటి ప్రయోజనాలను తిరిగి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేస్తోంది
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత నదిపై 152 మీటర్ల స్థాయిలో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర సమ్మతి సాధించడమే ప్రధాన లక్ష్యం
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను భారీ ఎత్తిపోతల అవసరం లేకుండా సహజ గురుత్వాకర్షణ ద్వారా సుందిళ్ల బ్యారేజీ వరకు తరలించే అవకాశం ఏర్పడుతుంది

హైదరాబాద్

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పునరుజ్జీవింపజేసి తెలంగాణ రైతులకు ఉద్దేశించిన సాగునీటి ప్రయోజనాలను తిరిగి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముం దడుగు వేస్తోందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత నదిపై 152 మీటర్ల స్థాయిలో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర సమ్మతి సాధించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను భారీ ఎత్తిపోతల అవసరం లేకుండా సహజ గురుత్వాకర్షణ ద్వారా సుందిళ్ల బ్యారేజీ వరకు తరలించే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సెప్టెంబర్ ఒకటిన కేంద్ర జల్‌శక్తి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య జరగనున్న అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ సచివాలయంలో ఉన్నతస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లు సమావేశంలో పాల్గొన్నారు. దిల్లీ సమావేశంలో రాష్ట్రం తరఫున వినిపించాల్సిన సాంకేతిక, న్యాయపరమైన వాదనలు,

వివరాలు 2లో..



## హిమాలయాల్లో 'మంచు' ముప్పు

- భారత్‌లో 195 హైరిస్క్ సరస్సులు
- బద్దలైతే జలప్రళయమే!
- హిమాలయాల్లో 7,500 హిమానీనద సరస్సులు
- భారత్‌లో 195 సరస్సులు అత్యంత ప్రమాదకరంగా గుర్తింపు
- సిక్కింలోనే 25 హైరిస్క్ సరస్సులు
- గంగా పరివాహక ప్రాంతంలో 4,700 సరస్సులు

# సెప్టెంబర్ 7నుంచి అసెంబ్లీ సమావేశాలు

- ఎమ్మెల్యేలకు శాసనసభ కార్యదర్శి సమాచారం
- సెప్టెంబర్ 7నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు
- సభ్యులకు సమాచారం ఇచ్చిన శాసనసభ, శాసన మండలి కార్యదర్శులు
- ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశాలపై ప్రశ్నలు ఇవ్వాలని ఎమ్మెల్యేలకు శాసనసభ కార్యదర్శి సూచన
- వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే సూచనలు



హైదరాబాద్

తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఉభయ సభల సభ్యులకు శాసనసభ, మండలి కార్యదర్శుల నుంచి అధికారికంగా సమాచారం అందింది. సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటలకు అసెంబ్లీ, మండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీ-బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండా గా ఉంటాయి. వచ్చే నెల 2లోపు ఇవి అందించాలి వర్షాకాల

వివరాలు 2లో..

# ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు

-మొదటిపేజీ తరువాయి

తొలగిపోకూడదని, అలాగే అనర్హులైన ఓటరు ఎవరూ జాబితాలో చేరకూడదని రేవంత్ రెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించే గడువు పొడిగించడంతో పాటు ఓటర్లకు తగిన సమయం, అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు సీఎం లేఖ రాశారు. రాష్ట్రంలో 3 కోట్ల 38లక్షల ఓటర్లు ఉండగా అందులో 73 లక్షల 39వేలు మృతి, డూప్లికేట్, ఆబ్‌సెంట్, ఇతర ప్రాంతాలకు షిఫ్టయిన ఏఎస్?డీడీ కేటగిరీలో పెట్టారని సీఈసీకి రాసిన లేఖలో సీఎం వివరించారు. అన్‌మ్యాపింగ్, అనామలిస్ కేటగిరీల్లో మరో 92 లక్షల 86 వేల మందికి నోటీసులు ఇస్తున్నారన్నారు. సుమారు మూడో వంతు ఓటర్లు నిరూపించుకోవడం లేదా ఓటు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు.

ఏఎస్‌డీడీ కేటగిరీలో సుమారు 62 శాతం అంటే 45 లక్షల 19 వేల మంది శాశ్వతంగా షిఫ్ట్ అయిన కేటగిరీలో పెట్టారన్న సీఎం ఓటర్ల పరిశీలన విధానంలో పలు లోపాలున్నాయన్నారు. తాత్కాలికంగా బయటకు వెళ్లిన వారు శాశ్వతంగా షిఫ్టెడ్‌కు తేడా చూపలేదన్నారు. బీఎల్‌ఓలు వెళ్లిన సమయంలో ఏదైనా పనిపై తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని కూడా శాశ్వతంగా షిఫ్టెడ్?గా పెట్టారన్నారు. నిజంగా శాశ్వతంగా అడ్రస్ మారిన వారు కొత్త ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకునేలా సహకరించకుండా అప్పటి వరకున్న చోట ఓటు తొలగించారని సీఎం వివరించారు. నివాసం మారిన వారికి నోటీసు ఇవ్వకుండానే తొలగించారన్నారు. దీనివల్ల ఓటర్లు పోలింగ్ రోజున కేంద్రానికి వెళ్లే వరకు తమ ఓటు పోయిందన్న విషయం తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్,



మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లోనే రాష్ట్రంలోని మొత్తం ఏఎస్‌డీడీ ఓటర్లలో 58.6 శాతం, పరిశీలన నోటీసుల్లో 41.9 శాతం ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు, వివాహాలు, తాత్కాలిక నివాస మార్పుల కారణంగా పట్టణ ప్రాంతాల్లో అనేక మంది ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున సవరణ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఓటర్ల జాబితాలను బహిరంగంగా చదివాలి : తెలంగాణ రాష్ట్రంలో సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించేందుకు తగిన సమయం ఉందని ముఖ్యమంత్రి లేఖలో తెలిపారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉన్న అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువును మరో నాలుగు వారాలు పొడిగించడంతో అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని సవరించాలని రేవంత్‌రెడ్డి కోరారు. పల్లెలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం చేయాలన్న రేవంత్‌రెడ్డి కనీసం రెండుసార్లు గ్రామసభలు, వార్డు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి ముసాయిదా ఓటర్ల జాబితాలను బహిరంగంగా చదివి వినిపించాలని ముఖ్యమంత్రి కోరారు.

కూలీలు, వలస కార్మికులు, వయోవృద్ధులు డాక్యుమెంట్లను సమర్పించేందుకు వారం సమయం సరిపోదని, కనీసం మూడు నుంచి నాలుగు వారాల సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గ, పోలింగ్ కేంద్రం స్థాయిలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి, ఓటర్లకు అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించడంతో పాటు వాటిని పొందేందుకు సహకరించాలని సూచించారు. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్‌ను అంగీకరించకపోవడం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్న సీఎం మండల స్థాయిలో సులభంగా లభించే ఇతర పత్రాలను కూడా ఆమోదించేలా ఆధారాల జాబితాను సవరించి విస్తరించాలని సూచించారు.

**పూర్తి సహకారం ఇస్తాం**

హైదరాబాద్‌లో నియోజకవర్గానికి 78 వేలకుపైగా నోటీసులు అందుకుంటున్న వారు ఉన్నందున కొద్దిమంది ఈఆర్‌వోలు సరిపోరన్నారు. అదనపు ఈఆర్‌వోలను కూడా నియమించడంతో పాటు నోటీసుల్లోనే విచారణ తేదీ, సమయాలను పేర్కొంటూ క్షేత్రస్థాయిలో విచారణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అర్హత ఉన్న ప్రతీ ఓటరుకు న్యాయం జరిగేలా కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు, గ్రామసభల నిర్వహణతో పాటు ఇతర అవసరమైన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు.

# అచ్చ కాంగ్రెస్‌లో పచ్చ మీడియా చిచ్చు

తెలంగాణ కాంగ్రెస్‌లో కొండా సురేఖ ఎపిసోడ్ ముగిసినట్లేనా? ఇంకా సశేషంగానే ఉన్నాదా? ప్రస్తుత రాజకీయ పరిశీల కుల మెదడుకు మేత వేస్తున్న ప్రశ్న ఇది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై లోతైన అవగాహన ఉన్నవారు మాత్రం మరోరకంగా ఆలోచిస్తున్నారు. వాళ్లను తొలుస్తున్న ప్రశ్నావళి సురేఖ ఉదంతం కంటే విస్తృతమైనది. రాష్ట్ర కాంగ్రెస్‌లోగానీ, ఎమ్మెల్యేలు, మంత్రి వర్గ సహచరుల్లోకానీ నిజంగానే రేవంత్‌రెడ్డికి మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నాదా? ఆయన పాలనపై అధిష్టానం వైఖరి ఏమిటి? ప్రభుత్వ పనితీరు మీద ప్రజల్లో కనిపిస్తున్న పెదవి విరుపు ఎక్కడికి దారితీయనున్నది? అసలు తెలంగాణ కాంగ్రెస్ భవిష్యత్తు ఏ విధంగా ఉండబోతున్నది? ఇటువంటి ప్రశ్నలు తలెత్త డానికి సహేతుకమైన కారణాలే కనిపిస్తున్నాయి. కారణాలు న్నాయి కనుకనే యెల్లో మీడియా కలవరపాటుకు లోనవు తున్నది. ఆవేదన వెళ్లగక్కుతున్నది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పార్టీ--ప్రభుత్వ వ్యవహారాల్లో పూర్తి స్వేచ్ఛనివ్వడం లేదని కాంగ్రెస్ అధిష్టానంపై యెల్లో మీడియా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది. రేవంత్ నాయకత్వానికి కంట్లో నలుసుగా వుండే నేతలను ఏరిపారేసి ఆయన్ను బలోపేతం చేయకుంటే కాంగ్రెస్ పార్టీకి పోగాలం దాపురిస్తుందని హెచ్చరించడానికి కూడా యెల్లో మీడియా వెనుకాడటం లేదు. తెలుగుదేశం పార్టీకి యెల్లో మీడియా అనుబంధ పరిశ్ర మగా పని చేస్తు?తన్నదని కొత్తగా చెప్పుకోనవసరం లేదు. కాంగ్రెస్ వ్యతిరేకతే పునాదిగా తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ ఏర్పాటు చేశారన్నది నిజం. కేంద్రంలో రాజీవ్ సర్కార్‌ను గద్దెదించడం కోసం నేషనల్ ఫ్రంట్‌కు ఎన్టీఆర్ రూపశిల్పిగా మారిన సంగతి కూడా నిజం. అటువంటి తెలుగుదేశం పార్టీకి, దాని అనుబంధ యెల్లో మీడియాకు తెలంగాణ కాంగ్రెస్‌పై ఇంతటి అవ్యాజమైన వాత్సల్యం కుదరడానికి కారణమేమిటి?

ఇది కూడా బ్రహ్మరహస్యమేమీ కాదు. తెలుగు ప్రజలంద రికీ తెలిసిన విషయమే. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా తెలంగాణపై పెత్తనం చేయాలనే కోరిక చంద్రబాబుకు చావ లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల ఓట్ల కొనుగోలుకు ప్రయత్నిస్తూ ఆడియో సాక్షిగా చంద్రబాబు, వీడియో సాక్షిగా అప్పటి ఆయన సహచరుడు రేవంత్‌రెడ్డి క్యాష్‌తో సహా దొరికిపోవడం, ఫలితంగా హైదరాబాద్‌ను వదిలేసి చంద్రబాబు పారిపోవడం తెలిసిన కథే. తామేదో రహస్యంగా దొంగతనం చేయబోతే అన్యాయంగా పట్టుకుని కేసీఆర్ అల్లరి పెట్టాడనే కోపం అప్ప ట్నుంచే చంద్రబాబుకూ, రేవంత్‌కూ ఉన్నది. చంద్రబాబుకు జలుబు చేస్తే ముక్కు చీదే అలవాటున్న యెల్లో మీడియా కూడా నాటినుంచే కేసీఆర్‌ను శత్రువుగా ప్రకటించుకున్నది.

ఉమ్మడి రాష్ట్రంలో వరుసగా రెండుసార్లు రాజశేఖరరెడ్డి చేతిలో ఓటమి పాలైన చంద్రబాబు, జగన్ రాజకీయ జీవితాన్ని మొగ్గలోనే తుంచేయడం కోసం పదిహేనేళ్ల కిందనే కాంగ్రెస్ అధిష్టానంతో స్నేహం నెరపడం ప్రారంభించారు. సిద్ధాంత రాద్ధాంతాలు, విశ్వసనీయత వగైరాలతో తనకు ఏ రకమైన సంబంధం లేదని కొన్ని డజన్లసార్లు చంద్రబాబు నిరూపించుకున్నారు. అందువల్లనే ఎన్డీయేతో బహిరంగ స్నేహం, కాంగ్రె స్‌తో రహస్య ప్రేమ ఏకకాలంలో ఆయన నడపగలిగారు. ఆ స్నేహం ఉపకరించి వర్తమాన రాజకీయ పరిస్థితికి బాటలేసింది. ఎన్నికల సమయం నాటికి కూడా అత్యధిక ప్రజామోదం కలిగిన నేతగా కేసీఆర్ ఉన్నప్పటికీ బీఆర్‌ఎస్‌కు ఓటమి తప్పలేదు. కర్ణుడి చావుకు కారణాలు అనేకం. తవ్వుకోవడం అనవసరం.

వ్యవహార దక్షత, ఎన్నికలకు అవసరమయ్యే వనరులను సమీకరించగలిగే సామర్థ్యం రేవంత్‌రెడ్డికి సహజంగానే ఉన్నాయని చెబుతారు. దానికోసం యెల్లో మీడియా, తెలుగుదేశం పార్టీల సంపూర్ణ మద్దతు ఉండనే ఉన్నది. బీజేపీ వ్యతిరేకత మొత్తం బీఆర్‌ఎస్ మీదనే కేంద్రీకృతమవడంతో అటువైపునుంచి కూడా రేవంత్ కాంగ్రెస్‌కు ఇబ్బంది లేకుండా పోయింది. అధికా రంలోకి వచ్చిన తర్వాత మొన్నటి అమెరికా పర్యటనను అడ్డ కోవడం మినహా ఇతరత్రా రేవంత్ సర్కార్‌ను బీజేపీ ఇబ్బంది పెట్టిన ఘటనలు లేకపోవడం ఆశ్చర్యమే. కాంగ్రెస్ పార్టీలో తనకో సొంత వర్గాన్ని తయారు చేసుకోవడం కోసం తెలుగు దేశం పార్టీ తెలంగాణా అవశేషాలను కాంగ్రెస్‌లోకి రేవంత్ బదిలీ చేయగలిగారు. ఇప్పుడీ అవశేష తెలుగుదేశం శ్రేణులకే పెత్తనం దక్కాలనే వాంఛ యెల్లో మీడియాలో కనిపిస్తున్నది.

దశాబ్దాల చరిత్ర కలిగిన కొందరు కాంగ్రెస్ నాయకులను ఈ కారణాల వల్లనే యెల్లో మీడియా టార్గెట్ చేస్తున్నదనీ, వారిమీద నెగెటివ్ ముద్రలు వేస్తున్నదనే ఆరోపణలు కాంగ్రెస్ శ్రేణులనుంచి వినపడుతున్నాయి. కొండా సురేఖ వివాదం నలుగుతున్న సందర్భంగా ఒకరోజు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అక్కడున్న మీడియాతో మాట్లాడవలసి వచ్చింది. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీడియాపై పేరు పెట్టి మరీ ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పార్టీలో మీక్కావలసిన ఎవరినో బలోపేతం చేయడం కోసం నాలాంటి నిజాయితీపరులైన నాయకుల మీద నిందలేస్తున్నారని ఆయన దుమ్మెత్తి పోశారు. ఈ వాక్యాన్ని అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు.

వర్తమాన కాలంలోని సగటు రాజకీయ నాయకులకు భిన్నంగా జనసామాన్యంలో మంచి పేరున్న నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. గత ఇరవయ్యేళ్లుగా తన తల్లి పేరుమీద ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఏం వ్యాపారాలు చేస్తారో ఎక్కడ చేస్తారో తెలియదు కానీ, నియోజకవర్గంలో మాత్రం కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు రాజగోపాలరెడ్డి వెనుకాడరని స్థానిక ప్రజలు చెబుతారు. సొంత అసెంబ్లీ నియోజకవర్గం మునుగోడులోనే కాకుండా భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలోని అన్ని నియోజక వర్గాల్లో కోమటిరెడ్డి సోదరులకు అనుచరగణం, పలుకుబడి ఉన్నాయని చెబుతారు. కాంగ్రెస్ పార్టీలో ఇమడలేని పరిస్థితి ఏర్పడినప్పుడు తన అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేసి మరీ రాజగోపాల్‌రెడ్డి బీజేపీలో చేరారు. ఆ పార్టీతో భావసారూప్యత పొసగక తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. ఇటువంటి నేపథ్యం ఉన్న తనపై అవాకులు చవాకులు ప్రచారం చేస్తున్నదని మీడియాపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడాన్ని తప్పు పట్టగలమా?

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌పై కూడా ఆ మధ్యన ఒక టీవీ ఛానల్ ధారావాహిక దాడికి పాల్పడింది. ముఖ్యమంత్రికి సన్నిహితులైనవారు ఈ ఛానల్‌ను నడిపిస్తారని చెబుతారు. మహేష్‌గౌడ్ మూడున్నర దశాబ్దాల కిందనే ఎన్‌ఎస్‌యూఐ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. యూత్ కాంగ్రెస్ నాయకునిగా, సేవాదళ్ కార్యకర్తగా పని చేస్తూ ఏనాడూ కాంగ్రెస్ జెండాను భుజం మీదినుంచి కిందకు దింపలేదు. వందలాది ఎకరాల సాగుభూములున్న కుటుంబం నుంచి వచ్చిన మహేశ్‌గౌడ్‌కు ఏనాడూ అవినీతి మకిలి అంటింది కూడా లేదు. అటువంటి వ్యక్తిని అయోగ్యుడిగా చిత్రించడానికి సదరు టీవీ ఛానల్ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. ఒకటి రెండు ఉదాహరణలు మాత్రమే ఇవి.

కొండా సురేఖ తాజా వివాదానికి ఆమె కుమార్తె సుష్మిత ముఖ్యమంత్రిపై చేసిన ఘాటు వ్యాఖ్యలే కారణమనే సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిపై సుష్మిత ఉపయోగించిన పరుష పదజాలాన్ని ఎవరూ హర్షించరు. ఆమె చేసిన వ్యాఖ్యలకు కారణమెవరు? వరంగల్ జిల్లా పరకాల నియోజక వర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో కూడా రేవూరి ప్రకాశ్‌రెడ్డి పోటీ చేస్తారని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆ స్థానంపై ఎప్పటి నుంచో దృష్టి పెట్టిన సుష్మిత ఘాటుగా స్పందించారు. సుష్మిత సంగతి పక్కన పెడితే కాంగ్రెస్ కల్చర్‌లో అభ్యర్థులను ముందు గానే ముఖ్యమంత్రి నిర్ణయించే సంప్రదాయం ఉన్నదా? అంతే కాకుండా ఇంకో పదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కూడా రేవంత్‌రెడ్డి పలుమార్లు ప్రకటించారు.

పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ సీఎం స్థానం నిజంగా అంత బలంగా ఉన్నట్లయితే సురేఖ మీద చర్య తీసుకోవడానికి ఇంత తతంగం ఎందుకు? మొదట 20 మంది శాసనసభ్యులతో ప్రెస్ మీట్, సురేఖను తప్పించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు, దాన్ని హైకమాండ్‌కు పంపించడం, సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జ్ కేసీ వేణుగోపాల్ రాకకోసం నిరీక్షణ... ఇదంతా అవస రమా? సీఎం తలుచుకుంటే ఏ మంత్రినైనా తప్పించే అధికారం రాజ్యాంగబద్ధంగానే ఉన్నది. ఆ అవకాశాన్ని వినియోగించు కోలేని అశక్తత ఎందుకొచ్చింది? గత ఎన్నికల సందర్భంగా రేవంత్‌ను ఫోకస్ చేయడం కోసం నల్లగొండ గద్దర్ నర్సన్న పాడిన ఒక పాట పాపులరయింది. "మూడు రంగుల జెండా పట్టి... సింగమోలే కదిలినాడు... మన రేవంతన్న" అని సాగు తుందా పాట.

ఎక్కడ ముఖ్యమంత్రి సభ జరిగినా ఆ రికార్డు పెట్టడం రివాజు. గత కొంత కాలంగా గాంధీ భవన్‌లో జరిగే కార్యకర్తల సమావేశంలాంటి కార్యక్రమాల్లో ఆ పాట వినిపించ కూడదనే ఆదేశాలు జారీ అయినట్టు సమాచారం. పరకాల సంగతేమోగానీ కొండా సుష్మిత కాంగ్రెస్ పార్టీలోకి ఒక కొత్త పదబంధాన్ని తెచ్చారు. 'అచ్చ కాంగ్రెస్--పచ్చ కాంగ్రెస్' అనే మాటపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. యెల్లో మీడియా ట్రాప్‌లో పడి 'అచ్చ' కాంగ్రెస్ నేతలను టార్గెట్ చేస్తూపోతే కాంగ్రెస్ పార్టీ బలపడుతుందనుకోవడం భ్రమ. ఒక పక్కన ప్రభుత్వ పాలనపై జనసామాన్యంలో పేరుకొంటున్న తీవ్ర అసంతృప్తి నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని సమైక్యంగా నడిపించ డంపై దృష్టి పెట్టకపోతే వచ్చే ఎన్నికల్లో దారుణమైన పరాజ యాన్ని మూట కట్టుకోవలసి వస్తుందని గ్రహిస్తే మంచిది.

## కవిత హరీష్ ను ఎందుకు టార్గెట్ అయ్యారు...

**హైదరాబాద్ :** బీఆర్‌ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి తెలంగాణ రక్షణ సేన అనే సరికొత్త వేదికను ఏర్పాటు చేసినప్పటి నుంచి కల్వకుంట్ల కవిత తన ప్రధాన రాజకీయ అస్త్రాన్ని హరీష్ రావు వైపే గురిపెట్టారు. సాధారణంగా ప్రతిపక్షాలు , పొలిటికల్ శత్రువులపై చేసే విమర్శలకు భిన్నంగా.. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించడానికి హరీష్ రావే కారణమని, ఆయన క్షుద్రపూజలు చేయిస్తున్నారంటూ ఆమె చేసిన సంచలన ఆరోపణలు రాజకీయ సరిహద్దులను దాటేశాయి. చాలా కాలం కలసి పని చేసిన, పైగా సమీప బంధువు అయిన మాజీ మంత్రిపై కవిత ఇంతటి తీవ్రమైన పొలిటికల్ ఎటాక్‌కు దిగడం వెనుక ఒక సుదీర్ఘ రాజకీయ వ్యూహం దాగి ఉందని భావిస్తున్నారు. కవిత ప్రధాన లక్ష్యం?బీఆర్‌ఎస్ గులాబీ శ్రేణుల్లోను, కేసీఆర్ కుటుంబంలోనూ హరీష్ రావుపై కోలుకోలేని స్థాయిలో అపనమ్మకాన్ని పెంచడమే. కవిత అరెస్టు కావడం, ఆ తర్వాత పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడం, చివరికి కేసీఆర్ ఆమెను పక్కన పెట్టేలా జరిగిన పరిణామాల వెనుక హరీష్ రావే సూత్రధారి అనే బలమైన నమ్మకం ఆమెలో ఉంది. అందుకే హరీష్‌ను పార్టీలో ఒంటరిని చేసి, ఆయన బిఆర్‌ఎస్ నుంచి బయటకు వెళ్లేలా వాతావరణం సృష్టించాలని అనుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. కవిత వ్యూహం కేవలం వ్యక్తిగత కోపం కాదు. బీఆర్‌ఎస్ క్యాడర్ , కేసీఆర్ ఆత్మీయుల దృష్టిలో హరీష్‌ను విశ్వాసఘాతకుడిగా ముద్ర వేయడం ద్వారా, పార్టీపై హరీష్ పట్టును సడలించాలనేది ఆమె వేసిన పక్కా ప్లాన్ అనుకోవచ్చు. టీఆర్‌ఎస్‌లో కేసీఆర్ తర్వాత క్షేత్రస్థాయిలో, క్యాడర్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన నేత హరీష్ రావు. ఒకవేళ హరీష్ పార్టీ నుంచి నిష్క్రమిస్తే.. పార్టీపై, గులాబీ కేడర్‌పై కేసీఆర్ కుటుంబం ఆధిపత్యం తిరుగులేనిదిగా మారుతుంది. అయితే ఇప్పుడు కేసీఆర్ కుటుంబానికి కవిత దూరమయ్యారు. కేటీఆర్ దే ఆధిపత్యం అవుతుంది. అయితే కేటీఆర్ వద్ద అసలు నాయకత్వ లక్షణాల్లేవని కవిత అంటున్నారు. హరీష్ రావు గనక బీఆర్‌ఎస్ నుంచి బయటకు వస్తే, గులాబీ పార్టీ బలహీనపడుతుంది. అప్పుడు బీఆర్‌ఎస్‌లోని అసంతృప్త నేతలకు, కేడర్‌కు కవిత పార్టీ ఒక ప్రధాన ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కు ఇప్పటికీ అత్యంత ఆప్తుడిగా, నమ్మకస్తుడిగా హరీష్ ఉండటాన్ని కవిత తట్టుకోలేకపోతున్నారు.

## సెప్టెంబర్ 7నుంచి అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశాలపై ప్రశ్నలు ఇవ్వాలని ఎమ్మెల్యేలకు శాసనసభ కార్యదర్శి సూచించారు. వచ్చే నెల 2లోపు ఇవి అందించాలని తెలిపారు. రూల్-39 ప్రకారం సభ్యులు అడిగే ప్రశ్నలకు సభలో మంత్రులు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. ముందస్తు ప్రశ్నలను సంబంధిత శాఖలకు పంపించి తెలంగాణ ప్రభుత్వం సమాధానాలు సిద్ధం చేయనుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు శాసన సభ్యులకు కార్యదర్శి రేండ్ల తిరుపతి లేఖ రాశారు.

## 'సర్' నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి




**హైదరాబాద్:** ఎస్ఐఆర్‌లో నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. బీఎల్వోలు ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వాలని సీఈవో స్పష్టం చేశారు. రెండు రోజుల ముందు విచారణ ప్రాంతం, తేదీ, సమయం ఓటర్లకు తెలపాలన్నారు. నోటీసులకు వారం రోజుల్లో వివరణ ఇచ్చే గడువును కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, వివరణల నమోదు ప్రక్రియలపై జిల్లాల కలెక్టర్లతో సీఈవో సుదర్శన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. నోమ్యాపింగ్, అనామలిస్ ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని సీఈవో తెలిపారు. నోటీసుతో పాటు సమర్పించాల్సిన డాక్యుమెంట్లపై విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల వివరాలను ప్రతీవారం రాజకీయ పార్టీలకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో జీఎస్ చారి పాల్గొన్నారు.


## మహారాష్ట్ర సమ్మతి పొందడమే ప్రధాన లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

బ్యారేజీ వల్ల కలిగే ప్రయోజనాలు, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, గురుత్వాకర్షణ ద్వారా నీటి తరలింపు సాధ్యాసాధ్యాలపై పూర్తి స్థాయిలో సమీక్షించారు. రెండు రాష్ట్రాల మధ్య అధికారిక చర్చలకు కేంద్రం వేదిక కల్పించిన నేపథ్యంలో తెలంగాణ జల ప్రయోజనాలను బలమైన సాంకేతిక ఆధారాలతో ప్రతిపాదించే విషయమై చర్చించారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య అధికారిక చర్చల ప్రక్రియ ప్రారంభం కావడమే ప్రాణహిత పునరుజ్జీవంలో కీలక ముందడుగని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ కేంద్రంతో నిరంతరం జరిపిన సంప్రదింపులు, ఉత్తర ప్రత్యుత్తరాల ఫలితంగానే ఈ చర్చలకు మార్గం సుగమమైందని అన్నారు.

## ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్ బహిష్కరణ

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఆ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. అంతేకాదు.. వెంటనే ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేసి.. రాజీనామా లేఖను శాసనమండలి చైర్మన్‌కు సమర్పించాలని ఆదేశించింది. ఈ మేరకు ఎంఐఎం సంయుక్త కార్యదర్శి ఎస్.ఏ. హుస్సేన్ అన్వర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంఐఎం




ప్రకటించిన వివరాల ప్రకారం.. మిర్జా రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి తక్షణమే బహిష్కరించారు. అయితే ఆయనపై ఇంత కఠిన చర్య తీసుకోవడానికి దారితీసిన వీడియో లీక్ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పార్టీ అధికారికంగా వెల్లడించలేదు. దీంతో అసలు వ్యవహారం ఏమిటన్నదానిపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.రహ్మత్ బేగ్‌పై పార్టీ చర్యలకు వీడియో లీక్ వ్యవహారమే కారణమని ప్రస్తుతం ప్రచారం జరుగుతోంది. అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పలు ఆరోపణలకు ఇప్పటివరకు అధికారిక ధ్రువీకరణ లేదు. ఇటీవలే రహ్మత్ బేగ్ తనపై డీప్‌ఫేక్, మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలను బయటపెడతామంటూ కొందరు డబ్బులు డిమాండ్ చేస్తూ బెదిరించారని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వార్తలు వచ్చాయి.ఈ పరిణామం జరిగిన మరుసటి రోజే ఎంఐఎం ఆయనను పార్టీ నుంచి బహిష్కరించి.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని ఆదేశించడం మరింత ఆసక్తిని రేపుతోంది. అయితే డీప్‌ఫేక్ బెదిరింపుల కేసు, పార్టీ బహిష్కరణ నిర్ణయానికి నేరుగా సంబంధం ఉందని ఎంఐఎం అధికారికంగా ప్రకటించలేదు. 2023లో హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి మిర్జా రహ్మత్ బేగ్ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2029 మే వరకు కొనసాగాల్సి ఉంది. అయితే పార్టీ తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్టీ ఆదేశాల మేరకు మండలి చైర్మన్‌కు మిర్జా రహ్మత్ బేగ్ రాజీనామా సమర్పిస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.ఇదిలా ఉండగా.. పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఇటీవల చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు చర్చకు వస్తున్నాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, కార్యకర్తలు అనే తేడా లేకుండా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఇక రహ్మత్ బేగ్ ఇటీవల సౌదీ అరేబియాకు వెళ్లినట్లు.. అక్కడి నుంచి పార్టీ ఆదేశాల నేపథ్యంలో తిరిగి హైదరాబాద్‌కు వచ్చినట్లు పలు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అయితే ఆయనను ఎందుకు అత్యవసరంగా హైదరాబాద్‌కు రప్పించారనే విషయంపై అధికారికంగా స్పష్టత లేదు. ఈ అంశంపై కూడా పార్టీ నుంచి పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది.మొత్తంగా ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్ బహిష్కరణ, ఆయనకు పార్టీ నుంచి వచ్చిన రాజీనామా ఆదేశాలు, మరోవైపు డీప్‌ఫేక్ వీడియోల పేరుతో వచ్చిన బెదిరింపులు ప్రస్తుతం హైదరాబాద్ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. అయితే సోషల్ మీడియాలో ప్రచారంలో వైరల్ అవుతున్న ఆరోపణలను వాస్తవాలుగా పరిగణించకుండా.. పార్టీ అధికారిక ప్రకటనలు, పోలీసుల దర్యాప్తు ఆధారంగా మాత్రమే తదుపరి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

## విద్యార్థులకు ప్రభుత్వ వసతులన్నీ సక్రమంగా అందిస్తాం...

- సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన పంచాయతీ సెక్రెటరీ బి.నరేష్...



**మల్దకల్ ఆగస్టు 29:** జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండలం నేతివానిపల్లి తాండ గ్రామంలో విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క వస్తువును మరియు సౌకర్యాన్ని విద్యార్థులందరికీ ఖచ్చితంగా అందేలా చూస్తామని స్థానిక సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ స్పష్టం చేశారు. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన బూట్లను (షూస్) గ్రామ పంచాయతీ సెక్రెటరీ బి. నరేష్ మరియు సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ కలిసి విద్యార్థులకు స్వయంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో (హెడ్మాస్టర్లు) కలిసి నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, బూట్లు మరియు మధ్యాహ్న భోజన వసతిని సకాలంలో అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ పంచాయతీ కార్యదర్శి ఈ నరేష్ చెట్ల గుంతలు తీపించడం జరిగింది ఎల్లప్పుడూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ కన్నయ్య అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నేత సరిత తిరుపతయ్య...



**గద్వాల ఆగస్టు 29:** గద్వాల జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య (౦+టూ+ణజఖీూ) చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, ఇటీవల మరణించిన పోలీస్ కన్నయ్య అంత్యక్రియలలో పాడే మోసి (ఉత్తరక్రియలు) పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆమె స్వయంగా హాజరై, కన్నయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఆపత్కాలంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ అయిన సరిత తిరుపతయ్యతో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ అంత్యక్రియల్లో పాల్గొని కన్నయ్యకు చివరి వీడ్కోలు పలికారు.

## నాగులవంచ గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా, డ్రైనేజీ కాలువల మీద దోమల బెడద పెరుగుతున్న విషయాన్ని గ్రామ సర్పంచ్ లినారగాని రాంబాయి గుర్తించారు.

దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్ గ్రామంలోని రోడ్ల ఇరువైపులా, డ్రైనేజీ కాలువల పరిసరాల్లో గడ్డి మందు మందు పిచికారీ చేయించారు.

దోమల వృద్ధికి కారణమయ్యే పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు, గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీ కాలువల మీద గడ్డి పెరగ కుండా సహకరించాలని ఆయన కోరారు.

## ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

గద్వాల మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఈరోజు గద్వాల నియోజకవర్గం

గద్వాల మండలం పరిధిలో బసల్ చెరువు గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.

గద్వాల మండలం బసల్ చెరువు గ్రామానికి చెందిన ఈర న్న కు మంజూరు కావడం జరిగినది . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే గార మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.



గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్, కౌన్సిలర్ రామలింగేశ్వర్ కాంమ్లే, నాయకులు నరసింహారెడ్డి, అజయ్ కృష్ణారెడ్డి, కురుమన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు..

**చర్ల గార్లపాడు సర్పంచ్ జి. రాముడు ముందస్తు చర్యలు...**

**మల్దకల్ ఆగస్టు 29:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల చర్లగార్లపాడు

గ్రామంలో ప్రమాదాల నివారణే ధ్యేయంగా చర్లగార్లపాడు గ్రామ సర్పంచ్ జి.రాముడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.వర్షాకాలం మరియు గాలివానల నేపథ్యంలో గ్రామంలోని ప్రధాన వీధులు, నివాస ప్రాంతాల గుండా వెళ్లే విద్యుత్ వైర్లకు అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలను పంచాయతీ సిబ్బందితో కలిసి ఆయన స్వయంగా పర్యవేక్షించి తొలగించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.గాలివానలు వచ్చినప్పుడు చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని, వైర్లు తెగిపడి ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకే ఈ ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. లైన్లు ట్రిప్ అవ్వకుండా గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరా అందేలా లైన్‌మెన్, పంచాయతీ సిబ్బందికి తగిన సూచనలు చేశారు.



ఎలాంటి ఆపద సమయాల్లోనైనా గ్రామాభివృద్ధికి, ప్రజల రక్షణకు తాను ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ప్రజా భద్రతపై సర్పంచ్ జి. రాముడు చూపిన బాధ్యతాయుతమైన చొరవ పట్ల, గ్రామస్తులకు అందిస్తున్న నిరంతర సహకారం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి....



- 1000 రోజుల కాంగ్రెస్ వైఫల్యాలకు...నిరసనగా నిర్వహించే కార్యక్రమాలపై బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు
- మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్.కేశవ్
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,1000 రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ నిరసన కార్యక్రమాలలో భాగంగా గద్వాల నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.... ఈ సమావేశంలో బాసు హనుమంతు నాయుడు పాల్గొని, నిరసన కార్యక్రమాల గురించి వివరించి,ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు....

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి, వెయ్యి రోజులు దాటినా నెర వేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని బాసు హనుమంతు నాయుడు గారు ధ్వజమెత్తారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ వైఖరిని ప్రజల ముందు ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఉన్నదని పేర్కొన్నారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు నిర్ణయించిన కార్యాచరణను కేవలం కార్యక్రమాలకే పరిమితం చేయకుండా,కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చి న హామీలేంది? వాటిలో ఎన్ని అమలయ్యాయి? ప్రజలకు ఇంకా ఏమేం బాకీ ఉన్నాయి? అనే అంశాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తన కార్యక్షేత్రంలో బాధ్యత తీసుకొని ప్రజలతో మమేక మవుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు....

ఈ సందర్భంగా,సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు....

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,ఎచ్= జగదీష్,దుబన్న,గువ్వల గోపాల్,మోహన్ యాదవ్, నరసింహులు, పటేల్ జనార్దన్ రెడ్డి, అల్లాపాడు ప్రతాప్,సూర్య గౌడ్,కోటేష్,చిత్తరి కిరణ్,రాము,కురువ పల్లయ్య, రామకృష్ణ,శ్రీనివాస్ గౌడ్,బీచుపల్లి,వెంకటేష్ నాయుడు,రాముడు,తిమ్మప్ప,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## రైతు భీమా పై పంగనామాలు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం

**సి కె న్యూస్ ప్రతినిధి** నేడు బజార్ హత్నూర్ మండలం కేంద్రంలో రైతులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా గడువు ప్రతి సంవత్సరం ఆగస్టులో భీమా కంపెనీతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోవలిసి ఉంటుంది కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆగస్టు 13 అర్ధరాత్రి నుండే రైతు భీమాకు చెల్లించాల్సిన పైకాన్ని చెల్లించక పోవడం మూలంగానే ఈ పది హేను రోజుల్లోనే ఆదిలాబాద్ జిల్లాలో దాదాపుగా 50 మంది వరకు చేనిపోయినారని రైతులు ఇచ్చిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది.కానీ ఈ ప్రభుత్వం రైతు భీమా పై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే రైతు భీమాని అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరం అని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలోని సంక్షోభంతో కూడుకున్న వ్యవసాయ రంగానికి వెన్నెముకల నిలిచిన అత్యంత కీలకమైన రైతు భీమా పతకం అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయని అయన అన్నారు.

దేశానికీ అన్నం పెట్టె అన్నదాతకి అంతో కొంతో , రైతు అకాల మరణంతో కుటుంబ ఆదాయం ద్వారా ఒక్కసారిగా నిలిచిపోయింది. పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, అప్పుల భారం అన్ని మీద పడుతాయి. ఇలాంటి సమయంలో రైతు



భీమా పతకం,పరిహారం అండగా ఉంటుందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా పతకాన్ని అమలు చేయకపోవడం మూలంగనే భీమా పరిహారం రానటువంటి పరిస్థితి దాపూరించింది.మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ నెల 19 వ తారీఖున ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పతకాన్ని అమలు చేయాలనీ యోఛీస్తుందని సమాచారం. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 14 ఆగస్టు 2018 లో తీసుకొచ్చిన రైతు భీమాను ప్రవేశపెట్టిన పతకాన్ని ఇప్పుడు నిర్వీర్యం చేస్తుందని అయన అన్నారు. ఏది ఏమైనా రైతులు చనిపోయిన వారికీ భీమనే వర్తింపచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు సల్మాన్ ఖాన్, గంగన్న, రాజేశ్వర్, సంతోష్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సంగెపు బొర్రన్న

రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్

## రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

- ఇచ్చోడ నుంచి సత్‌నంబర్ రఘుగూడా గ్రామం వరకు ర్యాలీ..
- తెలంగాణ రక్షణ సేన ౦=ూ పార్టీ లోకి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు
- కొమరం భీమ్‌కు నివాళి.. శ్రీ రాథోడ్ బాపురావు కు రాఖీలు కట్టిన గ్రామ ఆడపడుచులు



**సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్:** ఇచ్చోడ మండలం : తెలంగాణ రక్షణ సేన ౦=ూ పార్టీ స్టేట్ అబ్జర్వర్ బోథ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో శనివారం ఇచ్చోడ నుంచి సత్‌నంబర్ (రఘుగూడా) గ్రామం వరకు భారీబైక్ ర్యాలీతో చేరుకొని ముందుగా శ్రీ రాథోడ్ బాపూరావు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**రాఖీలు కట్టి.. శాలువాతో సన్మానం**

బైక్ ర్యాలీ సత్‌నంబర్‌లోని (రఘుగూడా) కు చేరుకోగానే గ్రామస్థులు, పార్టీ శ్రేణులు శ్రీ రాథోడ్ బాపురావు కు ఘన స్వాగతం పలికారు. డోలి చప్పుళ్లు, నృత్యాలతో సందడి చేశారు. గ్రామ ఆడపడుచులు శ్రీ రాథోడ్ బాపురావు కు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటారు. అనంతరం గ్రామస్థులు ఆయనను శాలువాతో సన్మానించారు.

**గ్రామ సమస్యలపై సానుకూల స్పందన**

ఈ సందర్భంగా గ్రామస్థులు రఘుగూడా లో నెలకొన్న పలు సమస్యలను శ్రీ రాథోడ్ బాపురావు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.

**పెద్ద మొత్తంలో సత్ నంబర్ (రఘుగూడా) గ్రామం తెలంగాణ రక్షణ సేన ౦=ూ లో చేరికలి**

అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెందిన పలువురు గ్రామ పటేల్ మరియు గ్రామ పెద్దలు యువకులు మహిళలు కార్యకర్తలతో పాటు గ్రామానికి చెందిన పలువురు తెలంగాణ రక్షణ సేన ౦=ూ పార్టీ లో చేరారు. శ్రీ రాథోడ్ బాపురావు సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రగు గూడ గ్రామం మొత్తం తెలంగాణ రక్షణ సేనకు మద్దతు ప్రకటించి పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు.

**గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలిలి**

ఈ సందర్భంగా శ్రీ రాథోడ్ బాపురావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి లితెలంగాణ రక్షణ సేన ౦=ూ పార్టీ ను బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ షేక్ ఖిలాల్ బాయ్ మరియు మండల నాయకులు గ్రామ పెద్దలు ౦=ూ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# హత్య కేసులో నిందితుల అరెస్ట్

**వైరా ఏసిపి సారంగపాణి విలేకరుల సమావేశంలో వెల్లడి**



మధిర మండల పరిధిలోని ఆత్కూరు సమీపంలో ఈనెల 11 న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన తాలిమ్ హత్యకు గురైనట్లు వైరా ఏసిపి సారంగపాణి ఈ రోజు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

హత్యకు సంబంధించిన వివరాలను తెలుపుతూ హత్య చేసిన గద్దల జమలమ్మ గుంజి రాములమ్మను అరెస్టు చేసి రిమైండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

మధిర టౌన్ సిఐ రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టి హత్య చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

హత్య కేసును ఛేదించిన మధిర సీఐ రమేష్ ను వారి బృందాన్ని వైరా ఏసిపి సారంగపాణి అభినందించారు..

## ఘనంగా నాన్ భవిత కేంద్రం ప్రారంభోత్సవం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఆగస్టు 29:** చింతకాని మండలంలోని మన భవిత కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి బయ్యా నాగమణి రిబ్బన్ కట్ చేసి మన భవిత కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ చిట్టిమోదు రాంబాబు, గ్రామ పెద్ద పెంట్యాల అప్పారావు, కాంట్రాక్టర్ సతీష్, మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ దున్నాక వెంకటేశ్వరరావు, ×జు= దస్లీ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు (జఝాచీ) నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, అవసరమైన సహాయక సేవలు అందించడంలో మన భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కేంద్రం ద్వారా దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన భవిత కేంద్రం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## పెద్దమ్మ తల్లికి ముదిరాజు కుటుంబ సభ్యులు ఘనంగా బోనాలు వేడుకలు.







**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజ్ ఆగస్టు 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న లింగరాజు పల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.మంగళ వాయిద్యాల నడుమ మహిళలు బోనాలతో ఆలయానికి తరలివచ్చారు.

అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సభ్యులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.పెద్దమ్మ తల్లి కరుణాకటాక్షాలతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని భక్తులు కోరుకున్నారు.

ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడిగె లింగస్వామి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు ముదిరాజు కుటుంబ సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా గంధ మల్ల నరసింహ ఎన్నిక.




**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 29.**మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా గంధ మల్ల నరసింహ ఎన్నికయ్యారు.గంధ మల్ల నరసింహ మీడియాతో మాట్లాడుతూ.

తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నరసింహ కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే సహకారంతో మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

మండల నాయకుల సహకారంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానన్నారు.

గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తల సహకారంతో పార్టీని గ్రామస్థాయిలో మరింత పటిష్టం చేస్తానని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు కృషి చేస్తానన్నారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షుల సమన్వయంతో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తానన్నారు.

తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని నరసింహ స్పష్టం చేశారు.

గంధ మల్ల నరసింహ ఎన్నిక పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణిలో హామీల అమలు ఎక్కడ?

- **గుర్తింపు సంఘాలపై టీబీజీకేఎస్ తీవ్ర విమర్శలు**
- **ఎన్నికల వేళ కొత్త జిమ్మిక్కులు..**
- **కార్మిక సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నోటీసులా?**
- **సెప్టెంబర్‌లోగా లాభాలు ప్రకటించి 40 శాతం వాటా ఇవ్వాలి: కాపు కృష్ణ.**




**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29,**సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘాలు రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిమ్మిక్కులకు పాల్పడుతున్నాయని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కాపు కృష్ణ ఆరోపించారు. శుక్రవారం కొత్తగూడెంలోని టీబీజీకేఎస్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఐఎన్‌టీయూసీ 36, ఏఐటీయూసీ 48 హామీలు ఇచ్చినా.. రెండేళ్ల ఎనిమిది నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికలు సమీపించడంతో కార్మికులను ఆకట్టుకునేందుకు కొత్త ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు.

టీబీజీకేఎస్ హయాంలో ప్రతి రెండు నెలలకు వైద్య బోర్డులు నిర్వహించి, అనర్హత కేసుల్లో 80--90 శాతం వరకు పరిష్కారం చూపడంతోపాటు సుమారు 14 వేల మందికి వారసత్వ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ప్రస్తుతం వైద్య బోర్డులు పరిమితంగా నిర్వహిస్తూ, అనర్హత కేసుల్లో 10--15 శాతం మాత్రమే పరిష్కారం చూపుతున్నారని విమర్శించారు.

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు రోడ్డెక్కి ఆందోళనలు, నిరాహార దీక్షలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జేఏఈటీల ప్రమోషన్ల కోసం కూడా నిరాహార దీక్షలు చేయడం సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని పరిస్థితి అని పేర్కొన్నారు.

ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఏఐటీయూసీ ఆర్‌ఎల్‌సీకి సమ్మె నోటీసు ఇచ్చిందని, ఇది కార్మిక సమస్యల పరిష్కారం కంటే రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. 250 గజాల ఇంటి స్థలం, రూ.20 లక్షల వడ్డీలేని రుణాలు, మారుపేర్ల సమస్య పరిష్కారం, ఆదాయపు పన్ను రద్దు వంటి హామీలు అమలుకు నోచుకోలేదన్నారు.

కార్మికుల హక్కులు, సంక్షేమం, మారుపేర్ల సమస్యతోపాటు పెండింగ్ సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లోగా సింగరేణి లాభాలను ప్రకటించి కార్మికులకు 40 శాతం లాభాల వాటా ఇవ్వాలని కాపు కృష్ణ కోరారు. సంస్థకు లాభాలు కార్మికుల శ్రమతోనే వస్తున్నందున వారికి న్యాయమైన వాటా కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు.

సమావేశంలో కుమ్మరి శ్రీనివాస్‌రావు, రాజశేఖర్, కె. విజయ్‌కుమార్, కంచర్ల శ్రీనివాస్, మారపాక తిరుపతి, రవి వర్మ, సూర్యనారాయణ, ఎన్. వెంకటరెడ్డి, ఎన్. శంకర్, శ్రవణ్, జి. దేవాసింగ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లూరు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి



**మధిర ఆగస్టు 29 (సికె న్యూస్)ప్రతినిధి.**మధిర మండలం ఏలూరు గ్రామంలో పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయాలనే గొప్ప నిర్ణయం తీసుకుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సన్న బియ్యం పంపిణీ చేయాలనే ఆలోచనకు శ్రీకారం చుట్టారు. పార్లమెంట్‌లో ఎంపీ శ్రీ రాహుల్ గాంధీ సూచనలతో మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత రాజ్యసభ ఎంపీ శ్రీమతి రేణుకా చౌదరి సలహాతో రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొని ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందించాలని నిర్ణయించింది.

అందులో భాగంగానే ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను సిద్ధం చేసి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లూరు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు గారు, వైస్ ప్రెసిడెంట్, వార్డు సభ్యులు, జీపీ శ్రీనివాస్ గారు, పంచాయతీ కార్యదర్శి సతీష్ గారు, డీలర్, గ్రామ పెద్దలు మరియు ప్రజలులి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా, గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని లిజవ్వాజి ఆనందరావు గారులి తెలిపారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలకు నగారా.

**ఆగస్టు 31లోపు సభ్యత్వం తప్పనిసరి**




**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29,**భద్రాచలం పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ఎన్నికలకు అడ్వైజర్ కమిటీ ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ మేరకు కమిటీ ప్రతినిధులు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి ఎన్నికల విధివిధానాలను వెల్లడించారు.

పట్టణంలోని వ్యాపారులు, దుకాణదారులు తప్పనిసరిగా చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. సభ్యత్వ నమోదు ప్రక్రియకు ఆగస్టు 31వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్లు తెలిపారు. గడువు అనంతరం కొత్త సభ్యత్వ దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు.

సభ్యత్వ నమోదు పూర్తయిన అనంతరం దరఖాస్తులను పరిశీలించి అర్హులైన సభ్యుల తుది జాబితాను ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్‌లో ఎన్నికల తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు.

ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తామని అడ్వైజర్ కమిటీ పేర్కొంది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల అర్హతలను నిబంధనల ప్రకారం పరిశీలించిన అనంతరం అనుమతిస్తామని తెలిపింది. వ్యాపారుల సమస్యల పరిష్కారానికి, పట్టణ వ్యాపార రంగ అభివృద్ధికి బలమైన వేదికగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యమని పేర్కొంది.

సమావేశంలో తాండ్ర రమణారావు, యశోద రాంబాబు, బాబుజి, సలీం, ఎస్‌కేటీ రాము, చల్లగుల్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ఐదుగురి పట్టివేత

**వైద్య పరీక్షల అనంతరం డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు**




**సీకే న్యూస్, ఆగస్టు 29,**

ఇల్లందు మండల ప్రతినిధి : – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఇల్లందు డీఎస్పీ శ్రీ యూ. వెంకన్న బాబు గారి పర్యవేక్షణలో ఇల్లందు పరిసర ప్రాంతాల్లో గంజాయి సేవనాన్ని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిబంధనల ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయిన వారికి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.

మాదకద్రవ్యాల వ్యసనం నుంచి బయటపడేందుకు, వారి పునరావాసంలో భాగంగా డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించే చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి విక్రయాలు, అక్రమ రవాణా, సేవనానికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, సేవనానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్ఐ ఉమ, హెచ్‌సీ లాల్‌సింగ్, రవికుమార్, సలీం తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపియాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సూర్య విక్రమాదిత్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్దుల్ నబీ, జోనల్ ఇన్‌చార్జిలు ఆలస్యం బసవయ్య, షేక్ ఖాసీం, బందెల నాగార్జున, నాయకులు ఎండపల్లి శ్రీనివాసరావు, పాషా, చిన్నప్ప, మడిపల్లి రాంప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు..

**సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మధిర కాంగ్రెస్ శ్రేణులు**



**మధిర ఆగస్టు 29 (సికె న్యూస్)ప్రతినిధి.**
మధిర తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్కతనయుడు శ్రీ సూర్య విక్రమాదిత్యపుట్టినరోజు వేడుకలను మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శ్రీ సూర్య విక్రమ్ ఆదిత్య హృదయపూర్వక పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మిరియాల వెంకటరమణ గుప్తా, కౌన్సిలర్లు శ్రీపాల శెట్టి వెంకట్రావు, నకిరికంటి రాజేశ్వరి, షేక్ రసీదున్, దార నాగార్జున, సర్పంచులు బట్ట అంజన్ బాబు సంపసాల రామకృష్ణ, హరినాథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి రామాలయం కమిటీ చైర్మన్ వంగవీటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సూర్య విక్రమాదిత్య గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ మరియు తెలుగు భాషా దినోత్సవ వేడుకలు




**మధిర ఆగస్టు 29 (షిని అవషం)ప్రతినిధి.** మధిర: స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సెక్రటరీ & కరస్పాండెంట్ బి. అంజన్ బాబు చేతుల మీదుగా మేజర్ ధ్యాన్ చంద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డైరెక్టర్ సి.హెచ్. చందు, ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు, పి.డి. ప్రవీణ్ కుమార్ తదితరులు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.
ఈ సందర్భంగా విద్యార్థులకు మేజర్ ధ్యాన్ చంద్ జీవితం, క్రీడా ప్రస్థానం, హాకీ రంగానికి ఆయన చేసిన సేవలు, క్రీడల పట్ల ఆయనకున్న అంకితభావం గురించి వివరించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని తెలియజేశారు.
అదేవిధంగా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష గొప్ప తనాన్ని తెలిపారు .

## క్రీడలు, మాతృభాష, పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
నాగులవంచ: ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు వ్యవహారిక భాషా దినోత్సవం, మొక్కలు నాటే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. నవీన్ బాబు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు.
తెలుగు వ్యవహారిక భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు అధ్యాపకులు సి.హెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు భాషను వ్యవహారిక భాషగా అభివృద్ధి చేయడంలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థులు మాతృభాషపై అభిమానం పెంపొందించుకొని నిత్య జీవితంలో తెలుగును విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు.అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి. నవీన్ బాబు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.
ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు వరప్రసాద్, ఆయూబ్, కృష్ణార్జున, రాంబాబు, నాగేశ్వరరావు, ఐలేశ్వర్, ఉష, చరణ్, అల్లి విజయ్, వెంకటరెడ్డి, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# నేడు జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా యూ.రమేష్ కుమార్ ప్రమాణం

- యూ.రమేష్‌కుమార్ ప్రమాణ స్వీకారానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావుల రాక
- తాండూరు పట్టణంలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం
- పెద్దేముల్ మండలం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలి
- బీజేపీ శ్రేణులకు జిల్లా కార్యవర్గ సభ్యులు దొడ్డ సందీప్‌కుమార్ పిలుపు



**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 29:** నేడు(ఆదివారం ) తాండూరు పట్టణంలోని వీరశైవ సమాజం ఫంక్షన్‌హాల్‌లో మధ్యాహ్నం 12:30 నిముషాలకు నిర్వహించనున్న వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు యు.రమేష్‌కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు దొడ్డ సందీప్‌కుమార్ పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆయన శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు తదితర ముఖ్య నాయకులు పాల్గొననున్నారని పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా యు.రమేష్‌కుమార్ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పెద్దేముల్ మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సందీప్‌కుమార్ కోరారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రీడలతో విద్యార్థుల్లో సమగ్ర వికాసం



- మంబాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా క్రీడా దినోత్సవం
- విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన క్రీడా పోటీలు
- క్రీడలతో ఆరోగ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు
- భారత్ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ సేవలను స్మరించుకున్న ఉపాధ్యాయులు
- జాతీయ క్రీడా దినోత్సవంలో మంబాపూర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం.శ్రీనివాస్

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి ,ఆగస్టు 29:** క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ అన్నారు.శనివారం పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, వారు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల స్థాయిలో మరిన్ని క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పీడీ ఆర్.కృష్ణయ్య, ఉపాధ్యాయులు ఆనందం,సుధాకర్, సి.శ్రీనివాస్, మోహన్, శేఖర్, సంగీత, ఎం.నిర్మల, యు.నిర్మల, సల్మా, అంజుమ్ , మమత, రాధిక,తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మామిడి సత్తిరెడ్డి ఎన్నిక.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 29.** వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మామిడి సత్తిరెడ్డి నియమితులయ్యారు.
ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయనను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు.
మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మామిడి సత్తిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, గ్రామ శాఖ అధ్యక్షులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తతో కలిసి కృషి చేస్తానని సత్తిరెడ్డి అన్నారు.
మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.
పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.
తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.
కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.
తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడినారు.

# గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



- అధికారులకు అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి ఆదేశం
- కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో పర్యటన
- కలెక్టర్ ను స్వాగతించిన పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 29**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని పెంజర్ల గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి అధికారులను ఆదేశించారు. శనివారం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో ఆమె పర్యటించి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. కలెక్టర్ ను స్వాగతించిన పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ గ్రామ పర్యటనలో ఆమె వెంట ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, పల్లె ప్రకృతి వనం, నర్సరీల నిర్వహణపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీల్లో మొక్కల సంరక్షణతో పాటు వాటి పెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక వసతులు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, చిన్నారులకు పౌష్టికాహారం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి ఆదేశించారు..

# “ =ఖు+ఖు టశీతీ =అంవ శీట Xఅఒఱఖు” జాతీయ పాదయాత్ర ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

**రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలి దేశం అభివృద్ధి వైపు నడవాలి ..**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని సమ్మిళితమైన, ప్రగతిశీల భారతదేశ నిర్మాణం లక్ష్యంగా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కొనసాగుతున్న “ఞు+ఖు టశీతీ =అంవ శీట ×అఒఱఖు” జాతీయ పాదయాత్ర గద్వాలకు విచ్చేసిన సందర్భంగా ప్రకాశం జిల్లాకు చెందిన న్యాయవాది, సామాజిక కార్యకర్త కాటూరి వెంకటేశ్వర్లు రాహుల్ గాంధీ దార్శనికతతో స్ఫూర్తి పొంది ఈ జాతీయ పాదయాత్రను చేపట్టారు. లిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాదయాత్రలో ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలపడం జరిగింది.
కాటూరివెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ...
రాహుల్ గాంధీ గారి జన్మదినం పురస్కరించుకొని 19 జూన్ 2026 నాడు నుండి రాహుల్ గాంధీ ప్రధాని మంత్రి కావాలని సంకల్పంతో కన్యాకుమారిలో ప్రారంభమైన ఈ పాదయాత్రలో ఇప్పటికే తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల మీదుగా 1,400 కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గంలో నుండి ప్రారంభించడం జరిగిందన్నారు.
రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని దూడమైన లక్ష్యంతో ఈ యాత్రను నిర్వహించడం జరుగుతుంది. యువత రాజకీయంలో రావాలి అన్ని రంగాలలో యువత మేలుకోవాలి. ప్రస్తుతం జరుగుతున్న దేశంలో పరిణామాలకు యువత ముందుగా ఉండి భవిష్యత్తులో యువ నాయకుడు రాహుల్ గాంధీజీని ప్రధానమంత్రి చేసుకొని దేశ అభివృద్ధికి తోడ్పాటు కావాలని అనే లక్ష్యంతో ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
గద్వాలలో ఎమ్మెల్యే ఘనంగా స్వాగతం పలికి పాదయాత్ర సంఘీభావం తెలిపినందుకు చాలా సంతోషంగా ఉన్నది అని హర్షం వ్యక్తం చేశారు. గద్వాల ఎన్నటికీ మర్చిపోను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటానని పేర్కొన్నారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ..
ఞు+ఖు టశీతీ =అంవ శీట ×అఒఱఖు” జాతీయ పాదయాత్ర రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని వెంకటేష్ నిర్వహించే రీజియన్ ఇండియా పాదయాత్రను దేశమంతా సంఘీభావం తెలిపి వారికి మద్దతుగా తెరిపి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నారు.
యువత మొన్న గత నెల ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ ధర్నాలో పెద్ద ఎత్తున యువత కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చే విధంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసే విధంగా కృషిచేసి యువతకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి యువత ముందుకు వెళ్లడం జరుగుతుంది తెలిపారు.
భవిష్యత్తులో రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి కావాలని ఈ పాదయాత్ర విజయవంతం కావాలి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటునట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్స్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ రామేశ్వరి కురుమన్న , జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్
- రంగాపూర్ గ్రామస్తులు కన్నీటి వీడికోలు పలికిన గ్రామ ప్రజలు



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 29:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ అకాల మరణం పట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.వారు రంగాపూర్ గ్రామానికి ఎన్నో సేవలు చేశారని అంజమ్మ గారి మృతి గ్రామానికి తీరనిలోటని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు రంగాపూర్ గ్రామ సర్పంచిగా గ్రామ అభివృద్ధికి అమూల్యమైన సేవలందించి ప్రజల మనసులో శీరస్థాయిగా నిలిచిపోయింది .అనంతరం వారి కుమారుడు గోవు రవి కి మనోధైర్యం కల్పిస్తూ కష్ట సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి మాదారం క్రిష్ణ,మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,యువనాయకులు శివ చారి,అవినాష్ తదితరులు నివాళులర్పించారు..

## గుండెపోటుతో రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ మృతి

**మృతి పట్ల షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి**



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 29 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం రంగాపూర్ గ్రామ సర్పంచ్ గోవు అంజమ్మ శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోవు అంజమ్మ ప్రజా సేవలో నిత్యం నిమగ్నమై గ్రామ ప్రజలకు సేవలందించారని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఆమె మృతి గ్రామానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గోవు అంజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## రూ.3 లక్షల ముద్ర లోన్ ఆశ.. యువకుడికి రూ.1.29 లక్షల టోకరా

- ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన లింక్‌ను నమ్మి వ్యక్తిగత వివరాలు పంపిన యువకుడు -- వివిధ ఛార్జీల పేరుతో సైబర్ మోసం




**సీకే న్యూస్, ఆగస్టు 29,**ఇల్లందు ప్రతినిధి : –

ప్రధానమంత్రి ముద్ర యోజన పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన లోన్ ప్రకటనను నమ్మిన ఓ యువకుడు సైబర్ మోసగాళ్ల చేతిలో రూ.1,29,168 పోగొట్టుకున్న ఘటన ఇల్లందు మండల పరిధిలో చోటుచేసుకుంది.

ఇల్లందు మండలానికి చెందిన 25 ఏళ్ల విద్యార్థి ఈ నెల 5న ఇన్‌స్టాగ్రామ్‌ను చూస్తుండగా రూ.5 లక్షల వరకు ముద్ర లోన్ అందిస్తామంటూ వచ్చిన లింక్‌ను ఓపెన్ చేశాడు. అనంతరం సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి లోన్ ఇప్పిస్తామని నమ్మించడంతో తనకు రూ.3 లక్షల లోన్ కావాలని తెలిపాడు. వారి సూచనల మేరకు ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, ఫోటో తదితర వ్యక్తిగత సమాచారాన్ని పంపించాడు.

ఆ తర్వాత లోన్ ప్రాసెసింగ్, వివిధ ఛార్జీల పేరుతో డబ్బులు చెల్లించాలని కోరడంతో తొలుత రూ.3,150 డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లించాడు. అనంతరం టిడిఎస్, ఎన్ఎస్ఈ, ఫైల్ ఛార్జీలు, ఇతర కారణాలు చెబుతూ వరుసగా డబ్బులు పంపించుకున్నారు. ఈ విధంగా మొత్తం రూ.1,29,168 నగదును సైబర్ నేరగాళ్లు కాజేశారు.

మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లోన్ పేరుతో సోషల్ మీడియాలో వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, గుర్తుతెలియని వ్యక్తులకు ఆధార్, పాన్, బ్యాంకు వివరాలు, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి తొమ్మిదవ నిజాంలా పాలిస్తున్నారు: నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**15 వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి -- 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆపాలి**



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 29**

శంషాబాద్: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపట్టిన "ఫీజుల బకాయి--బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ చేపట్టిన ఈ నిరసన దీక్షలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, షాద్‌నగర్ బీజేపీ ఇన్‌చార్జ్ అందె బాబయ్య, కేఎస్ రత్నం, మహేందర్, విష్ణువర్ధన్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

"హైదరాబాద్ సంస్థానాన్ని నిజాంలు పాలించిన కాలంలో తెలంగాణ ప్రజలను విద్యకు దూరం చేశారు. ఆ తర్వాత కేసీఆర్ పాలన ఎనిమిదవ నిజాం పాలనలా కొనసాగింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి తొమ్మిదవ నిజాంలా పాలిస్తున్నారు" అని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి విమర్శించారు.

నిజాం కాలంలో ఉర్దూ మాధ్యమం ద్వారా తెలంగాణ సమాజంలోని అనేక వర్గాలను విద్యకు దూరం చేశారని, అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే పరిస్థితిని కల్పిస్తోందని ఆరోపించారు. విద్యార్థులు, యువత ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడాలని పిలుపునిచ్చారు.

ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా ప్రజలను, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఫీజు బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లు, సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మరోవైపు ఫీజులు చెల్లించలేక విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక, ఉన్నత విద్యను కొనసాగించలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

అన్ని వర్గాలు ఇబ్బందుల్లోనే ఉన్నాయి

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు, బకాయిలు సకాలంలో అందడం లేదని, రిటైర్మెంట్ అనంతరం ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ కూడా ఆలస్యం అవుతున్నాయని ఆరోపించారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

"విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు.. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు బకాయిలు లేవు.. రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందడం లేదు. తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరు సంతోషంగా ఉన్నారు?" అని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజల సమస్యలకు సమాధానం చెప్పాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే ప్రజల మధ్య వారిని నిలదీసే ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు

"రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ?15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలి. 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆపాలి. లేనిపక్షంలో బీజేపీ చేపట్టిన 'ఫీజుల బకాయి--బీజేపీ లడాయి' ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పేదలు, మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ నాయకులు అశోక్ గౌడ్, నరసింహ గౌడ్, ఇస్నత్ శ్రీనివాస్, మోహన్ సింగ్, శ్రీనివాస్ చారి తదితరులతో పాటు రంగారెడ్డి జిల్లా నుంచి పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనే ఎంఆర్పీఎస్ లక్ష్యం




- ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా మామిడి సురేష్ మాదిగ నియామకం
- ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా టి.రాజు
- ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడిగా మాలె పురుషోత్తం నియామకం
- అసమానతలు లేని సమాజ స్థాపనే ఎంఆర్పీఎస్ ప్రధాన లక్ష్యం
- మహాజన సోషలిస్ట్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి ,ఆగస్టు 29:**అసమానతలు లేని సమసమాజ స్థాపనే ఎంఆర్పీఎస్ ప్రధాన లక్ష్యమని మహాజన సోషలిస్ట్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ అన్నారు.శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని మండల కార్యాలయం వద్ద మాజీ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,మండల ఇన్‌చార్జి స్వామిదాస్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం ,ఎంఆర్పీఎస్, ఎంఎస్పీల మండల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ), ఎంఆర్పీఎస్ మండల కమిటీలను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా మామిడి సురేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా అనిల్ (దావీద్) మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా బాలరాజ్, ఎల్లేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడిగా టి.రాజు, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా మాలె పురుషోత్తంలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

**అసమానతలు లేని సమాజమే లక్ష్యం**

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహాజన సోషలిస్ట్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ మాట్లాడుతూ.. అసమానతలు లేని సమసమాజ స్థాపనే ఎంఆర్పీఎస్ ప్రధాన లక్ష్యమని అన్నారు.32 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానంలో ఎంఆర్పీఎస్ అనేక సామాజిక సమస్యలపై పోరాటం చేసి, వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేసిందన్నారు.కుల, మత, వర్గాలకు అతీతంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, మహిళలు, గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులు తదితర వర్గాల సంక్షేమం కోసం ఉద్యమ స్ఫూర్తితో అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎంఆర్పీఎస్ కు దక్కుతుందని పేర్కొన్నారు.గత ఏడాది ఆగస్టు 1న ఎంఆర్పీఎస్ సుదీర్ఘ పోరాట లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా, ఇకపై సమాజంలో మిగిలి ఉన్న ఇతర సమస్యల పరిష్కారం కోసం మరింత బలంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీలను గ్రామస్థాయి నుంచి పటిష్టంగా నిర్మించుకుని భవిష్యత్ పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. సమసమాజ స్థాపన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు,ఎంఆర్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాశ్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, మాజీ జిల్లా కార్యదర్శి భరత్ మాదిగ, ఉమాశంకర్ మాదిగ, రాములు మాదిగ, పురుషోత్తం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ రాఘవేంద్ర రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ...

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలో గార్లపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాఘవేందర్ రెడ్డి తండ్రి గార్లపాడు గోపాల్ రెడ్డి మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది.

ఎమ్మెల్యే వెంటనే వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, నాయకులు సురేందర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆరేళ్ల విద్యుత్ సమస్యకు పరిష్కారం



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి కొత్త లైన్ ఏర్పాటు చేసిన 36వ వార్డు కౌన్సిలర్ కమ్మరి సునీత రాము

గద్వాల, ఆగస్టు 29: 36వ వార్డులో గత ఆరు సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ తీగల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వార్డులో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ కమ్మరి సునీత రాము ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

ఈ మేరకు శనివారం (29-08-2026) కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించి, విద్యుత్ లైన్‌ను కొత్తగా లాగించి సమస్యను పరిష్కరించారు. దీంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సమస్య పరిష్కారానికి సహకరించిన విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ, డీఈ, ఏఈ, ఎల్ఐతో పాటు 36వ వార్డు కౌన్సిలర్ కమ్మరి సునీత రాముకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఆనంద్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ASI కన్నయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

**మాజీ మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్**




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డ్ తెలుగుపేట ాూ× కన్నయ్య గారు గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బి.యస్.కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కన్నయ్య గారి ఆత్మకు శాంతి జరగాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

వీరి వెంట,మున్సిపల్ కౌన్సిలర్స్. టి.గోపాల్.ు.చీ.= జగదీష్. టి. నరసింహ. మోహన్ యాదవ్. బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు కోటేష్. కమ్మరి రాము.రంజిత్. కేశవ్ యాదవ్.దాడవాయి నర్సింహులు. తదితరులు ఉన్నారు.....

# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి.

- అవార్డు పూర్తయిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ.
- సాగునీటి విడుదల విషయంలో స్పష్టతతో ముందుకెళ్లాలి.
- అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి.
- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ , గద్వాల ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** జిల్లాలో పురోగతిలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, అవార్డు పూర్తయిన రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు కుంట రిజర్వాయర్ నిర్మాణానికి ఇంకా అవసరమైన భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆయా ప్రాజెక్టుల వారీగా వివిధ మండలాల పరిధిలో సేకరించాల్సిన భూములపై సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

నీటి పారుదల, రెవిన్యూ, భూ సేకరణ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేందుకు సహకరించాలన్నారు.

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించినప్పటికీ జిల్లాలో వివిధ రిజర్వాయర్ల పరిధిలో కొంతమంది రైతులు వరి సాగు చేయడం జరిగిందన్నారు. జూరాల కుడి కాలువ పరిధిలో ఉన్న చివరి డిస్ట్రిబ్యూటర్స్ వరకు నీటి సరఫరాపై సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పష్టతతో ఉండాలన్నారు.

పంట చేతికి వచ్చేవరకు రైతులు నష్టపోకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ముందుకెళ్లాలని ఆదేశించారు.

గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ...

ప్రాజెక్టుల భూసేకరణకు ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. సంబంధిత శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేసి నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలోని వివిధ ప్యాకేజీల్లో ఇంకా చేయాల్సిన భూసేకరణను వేగవంతం చేయాల్సి ఉందన్నారు. గట్టు ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూసేకరణ కూడా వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో జూరాల ప్రాజెక్టుకే కొద్ది రోజులుగా నిరంతరం ఇన్ఫ్లో ఉండడం వలన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా పలు రిజర్వాయర్లను నింపుకోవడం జరుగుతుందన్నారు. జూరాల కుడి కాలువతో పాటు వివిధ రిజర్వాయర్ల పరిధిలో కొందరు రైతులు తమ పొలాల్లో వరి సాగు చేసినప్పటికీ సరైన ప్రణాళికను అవలంబిస్తే పంటలు చేతికొచ్చే వరకు సాగునీరు అందించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్నేళ్లుగా జిల్లాలోని రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా ఖరీఫ్, రబీ సీజన్లను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నప్పటికీ జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న జలాశయాల నుంచి వరద రావడంతో జిల్లాకు మేలు జరుగుతోందన్నారు.

రైతులు ఆరుతడి పంటలతోనూ ప్రయోజనం పొందేలా ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగం అవగాహన కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఇరిగేషన్ సిఈ రహీముద్దీన్, ఎస్ఈ కేశవరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు పలు మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ఒక మహిళ మృతి

- ప్రమాదం చూసి ఆగిన మంత్రి..
- బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వాకిట శ్రీహరి
- ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి
- ప్రమాదాన్ని కళ్లారా చూసిన మంత్రి వాకిట శ్రీహరి చలించిన వైనం

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 29:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ వద్ద ఘోర రోడ్డు ప్రమాదాన్ని రోడ్డుపై జరుగుతున్న ప్రమాదం చూసి మనకెందుకులే అని వెళ్లిపోకుండా.. స్వయంగా కిందికి దిగి పరిస్థితిని పరిశీలించి, అధికారులతో మాట్లాడి తక్షణ సహాయం అందించిన రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి..

నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధన్సింగ్ తండా సమీపంలో శనివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. అయితే అదే మార్గంలో ప్రయాణిస్తున్న రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి ప్రమాద దృశ్యాన్ని చూసి చలించిపోయి, వెంటనే తన కాన్వాయ్‌ను ఆపి వాహనం నుంచి కిందికి దిగి ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన మహిళ పరిస్థితిని చూసి తీవ్రంగా స్పందించిన మంత్రి, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.

వివరాల్లోకి వెళితే.. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన మల్లెకేడి మహేశ్వర్జీ (56), తన భార్య మల్లెకేడి అరుణాబాయి (42)తో కలిసి రాఖీ పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని ఖర్మాన్‌ఘాట్‌లో ఉన్న తమ పెద్ద కుమార్తె ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి తిమ్మాజిపేట వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఉదయం సుమారు 8:50 గంటలకు ధన్సింగ్ తండా సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.



చీఎ-44పై వెనుక నుంచి వస్తున్న 14 టైర్ల అశోక్ లేలాండ్ లారీ అకస్మాత్తుగా టైర్ పేలడంతో అదుపుతప్పి వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న అరుణాబాయి రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో లారీ ఆమెపై నుంచి వెళ్లడంతో తలకు తీవ్ర గాయమై, అధిక రక్తస్రావంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ప్రమాదం అనంతరం లారీ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పరారయ్యాడు.

ప్రమాదాన్ని కళ్లారా చూసిన మంత్రి వాకిట శ్రీహరి తీవ్రంగా చలించిపోయారు. వెంటనే పోలీసులతో మాట్లాడి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మృతురాలి పోస్టుమార్టం, ఇతర న్యాయపరమైన ప్రక్రియలను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి స్వగ్రామానికి తరలించేలా అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులతోనూ మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.

సాధారణంగా రోడ్డుపై ప్రమాదం జరిగినప్పుడు 'మనకెందుకు' అంటూ పక్కనుంచి వెళ్లిపోయే పరిస్థితులు కనిపిస్తుంటాయి. కానీ మంత్రి వాకిట శ్రీహరి మాత్రం తన కాన్వాయ్‌ను ఆపి, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి ప్రమాద స్థలంలో కొంతసేపు ఉండి పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించడం స్థానికులను ఆకట్టుకుంది. ప్రమాదంలో ప్రాణం కోల్పోయిన మహిళ కుటుంబానికి అండగా నిలిచి, అధికార యంత్రాంగాన్ని వెంటనే స్పందించేలా చేయడంపై స్థానిక ప్రజలు మంత్రి మానవతా దృక్పథాన్ని అభినందించారు.

'ప్రార్థించే పెదవుల కంటే.. సాయం చేసే చేతులు మిన్న' అన్న నానుడిని నిజం చేస్తూ, ఆపదలో ఉన్న కుటుంబానికి తనవంతు సహాయం చేయడానికి మంత్రి స్వయంగా ముందుకు రావడం ఈ విషాద ఘటనలో మానవత్వానికి అద్దం పట్టింది..

# దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు ఘనంగా జరిగినది.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని, ఆగస్టు 29: చింతకాని మండలంలోని 0--18 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగ విద్యార్థులు (జఖాచీ) కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి ఆటల పోటీలు శనివారం మన భవిత కేంద్రం, కొదుమూరు నందు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి భయ్యా నాగమణి, ఉప సర్పంచ్ చిట్టీమొదు రాంబాబు, గ్రామ పెద్ద పెంట్యాల అప్పారావు, కాంట్రాక్టర్ సతీష్, మండల విద్యాశాఖాధికారి సలాది రామారావు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ దున్నాక వెంకటేశ్వరరావు, ×జు=ు దస్లీ పాల్గొని దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి సాలది రామారావు మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.



కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ దున్నాక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సాహం అందించాలని అన్నారు.

కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ క్రీడా పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దోమల నివారణకు త్రీమోపాస్ స్ప్రేయింగ్

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో దోమల నివారణకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన రహదారుల పక్కన ఉన్న డ్రైనేజ్ కాలువల్లో నిల్వ ఉన్న మురుగునీటిపై త్రీమోపాస్ మందును పిచికారీ చేయించారు.

దోమల వృద్ధిని అరికట్టి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బీరెల్లి చౌరస్తా సమీపంలో రత్నం నాయుడు నూతన గృహప్రవేశానికి హాజరై, వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,వారికి శుభాకాంక్షలు తెలిపారు....

వీరి వెంట,కౌన్సిలర్ దుబ్బన్న,బీచుపల్లి,వెంకటేష్ నాయుడు, రాముడు,రాజు నాయుడు, శ్రీరాములు, మద్దిలేటి,అరవింద్,హరి, రంగస్వామి, రవి, వీరేష్,నరసింహులు, గోవిందు, అంజి,మరియు తదితరులు ఉన్నారు...

## చింతకాని లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకానియందు విద్యార్థులచే (సద్భావన యాత్ర) టార్చ్ ర్యాలీ చింతకాని గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ గారు గ్రామ పెద్దలు మరియు చింతకాని ప్రధానోపాధ్యాయురాలు ఉషా మహాలక్ష్మి అనంతరాములు కవిత తనూజ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పూనాటి వెంకటేశ్వర్లు గారి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు నిర్వహించారు.గ్రామం లో క్రీడలపైన అవగాహనకొరకు ర్యాలీ తీసినారు

కార్యక్రమం లో వార్డు సభ్యులు కిలారు బాబురావు, పొనుగోటి బాబు (విశ్రాంత ఆర్మీ )వేముల ఆకాష్, కోలా నాగేశ్వరావు, నారపోగు రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గ వ్యాప్తంగా సెప్టెంబర్ 2 నుండి నిరసనలు హోరెత్తాలి

- ముదిగొండ,చింతకాని మండలాల్లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన లింగాల కమల్ రాజు
- కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను ఎండగడుతూ బీఆర్ఎస్ నిరసనలు...
- 420 హామీల అమలులో వైఫల్యం.. సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు ఆందోళనలు: లింగాల కమల్‌రాజు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఆగస్టు 29: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు విమర్శించారు. శనివారం ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామం లో,చింతకాని మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ మండల స్థాయి విస్తృత సమావేశాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని కమల్‌రాజు ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలోని వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు...ముదిగొండ,చింతకాని మండలాల్లో కూడా ఈ కార్యక్రమాలను మండల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని కమల్‌రాజు తెలిపారు.పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఈ రెండు వేర్వేరు సమావేశాల్లో మండల పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, యువజన, మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

